క్లుప్తంగా

విద్యార్థినులకు అండగా షీ టీం



మరిపెడ: విద్యార్థినులకు అండగా షీటీం పని చేస్తోందని షీటీం ఎస్సై సనంద అన్నారు. మరిపెడలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకులంలో విద్యార్థినులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమయాన్ని వృథా చేయకుండా అనుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆనందం, ఉమెన్ పీసీ అరుణ, రమేష్, ఉర్మిళ, భరోసా సిబ్బంది జయశ్రీ, రేణుక, హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు, బ్లూకోర్టు పీసీ ఎండి ముజాఫర్, ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

జెడ్పీటీసీని కలిసిన ఎమ్మెల్యే



కురవి: కొంత కాలంగా దూరంగా ఉంటున్న కురవి జెడ్పీటీసీ సభ్యుడు బండివెంకటరెడ్డిని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బుధవారం కలిశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ తీసుకుని జెడ్పీటీసీని ఇంటికి వెళ్లి బొకేను ఇచ్చారు. ఆయనతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.

జీఓ నంబర్ 2ను రద్దు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతుల విషయంలో అడ్డంకిగా ఉన్న జీఓ నంబర్ 2ను వెంటనే రద్దు చేయాలని సంఘం సీనియర్ ఉపాధ్యాయులు చింత కుంట్ల కుమారస్వామి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏకశిల పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నరసయ్య, శ్రీనివాస్, రవికిరణ్ పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా రామునాయక్



నెహ్రూసెంటర్: ఆల్ ఇండియా బంజార సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా లావుడ్యా రామునాయక్ నియమించినట్లు సంఘ కన్వీనర్ మూడు బాలుచౌహాన్ బుధవారం తెలిపాడు.

అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

కురవి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధిని, హక్కులను విస్మరించిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సీతారాంనాయక్, దేవానాయక్, రాజానాయక్, వీరన్న నాయక్ పాల్గొన్నారు.

రాబోయే తరాలకు మంచి వాతావరణం అందించాలి

దంతాలపల్లి: రాబోయే తరాలకు మంచి వాతావరణాన్ని ఇవ్వాలని సీజీఆర్ వ్యవస్థాపకురాలు లీలాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ఎర్త్ యంగ్ లీడర్స్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రేణుకాదేవి, వేణుగోపాల్, మంజుల పాల్గొన్నారు.

ఇద్దరి అరెస్టు

నెల్లికుదురు: ఓ వివాహిత మృతికి కారకులైన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. బుధవారం విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన మేకల రేణుక కొన్నినెలల క్రితం అత్తింటి వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి అత్త, భర్తలను అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు తెలిపారు. విచారణ జరిపిన అనంతరం మృతురాలు రేణుక మృతికి భావ మేకల కనకయ్య, తోటి కోడలు శోభారాణి పాత్ర ఉన్నట్లు తేలడంతో వారిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి గ్రామంలో చెన్నబోయిన సతీష్ అనే వ్యక్తి ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా సామగ్రి దగ్ధమైన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశాడు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మహబూబాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మరిపెడ: బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మహబూబాబాద్/నెల్లికుదురు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన పలుపార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన పోలోజు నరేష్, జల్లి శ్రీనివాస్‌తోపాటు మరికొంతమంది తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి..

మరిపెడ: సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేసిన అభివృద్ధికి చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం వీధిలో సుమారు 200మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు.

చెక్కుల పంపిణీ

డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, దంతాలపల్లి, సీరోలు, కురవి, చిన్నగూడూరు మండలాలకు చెందిన మొత్తం 210మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మరిపెడలోని ఆడిటోరియంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, ఎంపీపీ అరుణ, మున్సిపల్ చైర్మన్ సింధూర, తదితరులు పాల్గొన్నారు.

జోనల్‌స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ రూరల్: ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

మహబూబాబాద్ రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలకు మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం వెంకటరెడ్డి, పీడీ ధరావత్ మోహన్ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాపోటీల్లో కబడ్డీ జూనియర్, సీనియర్ విభాగంలో ఆరుగురు, వాలీబాల్ విభాగంలో నలుగురు, ఖోఖో విభాగంలో ఐదుగురు క్రీడాకారులు ఎంపిక అయ్యారన్నారు. ఈనెల 22వ తేదీన రెడ్యాల ఏహెచ్ఎస్ ఆవరణలో జరుగనున్న జోనల్‌స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులకు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ చాంప్లానాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు బుధవారం ఎంపికలు నిర్వహించారు. ఈ క్రీడల్లో ఎంపికైన వారు ఈనెల 22నుంచి 23 తేదీలలో రెడ్యాలలో జరిగే జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జోన్ సెక్రటరీ మోహన్ నాయక్, పీఈటీలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రేమ్కుమార్, అరుణ, సునీత, జహీర పాల్గొన్నారు.

జోనల్ క్రీడలు ప్రారంభం



డోర్నకల్: క్రీడలను ప్రారంభిస్తున్న చైర్మన్ వీరన్న

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం మూడు మండలాల జోనల్‌స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ కాలా సురేందర్‌జైన్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు విత్తనాల సుధాకర్, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి, జోనల్ సెక్రెటరీ శ్యాంబాబు, పీఈటీలు రవికుమార్, వీరభద్రం, కమల్‌కిశోర్, విజయచందర్ పాల్గొన్నారు.

16నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడలు

నెల్లికుదురు: ఈనెల 16న మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ 14, 17 ఏళ్లలోపు క్రీడలు కబడ్డీ, కోకో, వాలీబాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ గుగులోతు రాము బుధవారం తెలిపారు. ఆసక్తి కల్గిన వారు పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు.

ద్విచక్రవాహనంపైనుంచి పడి మహిళ మృతి

మహబూబాబాద్ రూరల్: ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని రెడ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన తండా వీరస్వామి, సుగుణమ్మ (60) దంపతులు, వారి కుమారుడు చిరంజీవి మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన వారి బంధువుల శుభకార్యానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా జమాండ్లపల్లి గ్రామ శివారులో గల అటవీ శాఖ అర్బన్ పార్కు సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో సుగుణమ్మ కిందపడిపోయింది. ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అక్కడే మృతిచెందింది. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం




మహబూబాబాద్: సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు



తొర్రూరు: సంఘీభావం తెలుపుతున్న బీజేపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమ్మెకు పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. మంత్రి సత్యవతి రాథోడ్ వెంటనే అంగన్‌వాడీ నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడాలి



మాట్లాడుతున్న తహసీల్దార్

బయ్యారం: బాలలకు చట్టప్రకారం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడాలని తహసీల్దార్ భగవాన్‌రెడ్డి అన్నారు. బయ్యారంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాలల పరిరక్షణ విభాగం జిల్లా అధికారి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బాలల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే డయల్ 100 కు గాని చైల్డ్‌హెల్ప్ లైన్ 1098 కు గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ కోటమ్మ, ఎస్సై ఉపేందర్, ఐకేపీ సీసీ వీరారెడ్డి పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృత సమావేశం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ విస్తృత సమావేశం జిల్లా కేంద్రంలోని అర్తి గార్డెన్స్ ఆవరణలో గురువారం నిర్వహిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు భరత్ చంద్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య బుధవారం తెలిపారు. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మీనాక్షినటరాజన్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం: హైదరాబాద్‌లో ఈనెల 22న కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాధర్నా వాల్‌పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో కేజీకేఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆవిష్కరించారు. గీతకార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో యాకమూర్తి, మల్లయ్య, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

వరి పొలానికి గడ్డి మందు

ఇద్దరిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయ సమీపంలో గల ఎర్రబెల్లి వేణు అనే వ్యక్తికి చెందిన వరి పొలంలో గడ్డి మందు కొట్టి నష్టపరిచిన ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాకుబ్ పాషా, ఇరుగు సతీష్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని టౌన్ ఎస్సై రామారావు బుధవారం తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

దంతాలపల్లి: మండలంలో ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు బుధవారం తెలిపాడు. పెద్దముప్పారం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో సిబ్బందితో వెళ్లి సోదాలు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారివద్ద నుంచి ఐదువేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపాడు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

డోర్నకల్: దశాబ్దకాలంగా రేషన్ కార్డులు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని 8వ వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. రేషన్ కార్డులు లేక ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

మహబూబాబాద్: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డి.అనిల్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష బుధవారం నాటికి నాల్గో రోజుకు చేరింది. కార్యక్రమంలో ప్రవీణ్, అంజిబాబు, అనిల్, రేణుక పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

కేసముద్రం: మండలంలోని భుక్యారాంతండా జీపీ శివారు కాలనీతండాకు చెందిన తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో సర్పంచ్ భర్త జీపీ భవనం నిర్మాణం కోసం అక్రమంగా చదును చేస్తున్నాడంటూ ఆరోపిస్తూ బుధవారం తహసీల్దార్ నరేష్‌కు ఫిర్యాదు చేసినట్లు లకావత్ నరేష్, వాంకుడోతు వెంకన్నలు ఒక ప్రకటనలో తెలిపారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

తొర్రూరు రూరల్: తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు కోరారు. బుధవారం మండలంలోని అరిపిరాల గ్రామంలో అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నివాళి

డోర్నకల్: మండలంలోని టేకులతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుగులోత్ తులిశ్యా(52) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఎంపీ పరామర్శ

గూడూరు: మండల కేంద్రంలోని మెడికల్ షాపుల సంఘం అధ్యక్షుడు చీర ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెల్సుకున్న ఎంపీ మాలోతు కవిత బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

తొర్రూరు: ప్రజాఆరోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించిందని ఎంపీపీ తూర్పాటి అంజయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్చువల్ పద్ధతిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ అంజయ్య మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి మీరాజ్, డాక్టర్స్ మానస, నిరంజనీ, జకోటియా, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

మహబూబాబాద్: 5ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని కౌన్సిలర్ డౌలాగర్ స్వాతి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో సిగ్నల్ కాలనీలో బుధవారం వైద్యసిబ్బంది పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై అవగాహన కల్పించి టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ నర్మదా, ఏఎన్ఎం దయావతి, అశ్విని, టీచర్ సరిత పాల్గొన్నారు.

ఆగ్రో రైతు సేవా కేంద్రం ప్రారంభం



కేసముద్రం: కేసముద్రంస్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆగ్రోరైతు సేవా కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, ఆత్మ డివిజన్ చైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు ఊకంటి యాకుబ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఓ వెంకన్న, నారాయణరావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరునాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

గూడూరు: ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని సర్పంచ్ పెనుక రామ్మూర్తి అన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఆదేశం మేరకు రూ.20లక్షలతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గ్రామస్తులతో కల్సి ఆయన పూజలు చేశారు.

నూతన అధ్యక్షుడిని నియమించాలి



గార్ల: గార్ల మండల కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించాలని పార్టీ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. మండలంలో రెండోసారి పార్టీ అధ్యక్షుడిగా దనియాకుల రామారావును నియమించడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నెల్లికుదురు: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి రూ.35వేలు ఆర్థిక సాయం అందించారు.

భూస్వాములకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లో ఎంసీపీఐ(యూ)ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడారు. ఆనాటి భూస్వాములకు, పెత్తందార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, సూరయ్య, వీరస్వామి, మల్లయ్య, సమ్మయ్య, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

భూమి గిఫ్ట్ రిజిస్ట్రేషన్

గూడూరు: వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఓ మాతృమూర్తి తన పేరుపై ఉన్న ఎకరం భూమిని తన కొడుకు పేరుపై రిజిస్ట్రేషన్‌కు అంగీకరించిన సంఘటన మండలంలోని మదనాపురంలో బుధవారం జరిగింది. తహసీల్దార్ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మదనాపురానికి చెందిన లింగాల కౌసల్య అనే శతాధిక వృద్ధురాలి కుమారుడు రణధీర్‌రెడ్డి సర్పంచ్ తల్లి పేరుపై ఉన్న భూమిని చట్ట ప్రకారం అధికారుల సమక్షంలో గిఫ్ట్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. తహసీల్దార్ లింగాల కౌసల్య ఇంటికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించి సర్పంచ్ రణధీర్‌రెడ్డి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఒక శతాధిక వృద్ధురాలు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం చెప్పుకోతగిన విషయమని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

దంతాలపల్లి: మండలంలోని వాల్యాతండా ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఏనుముల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పలకలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఝాన్సీరెడ్డి

పెద్దవంగర: ప్రజలు ఆదరించి గెలిపిస్తే పాలకుర్తి నియోజక వర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు వడ్డెకొత్తపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, బీసీసెల్ మండల అధ్యక్షుడు బండారి వెంకన్న, ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, మైనార్టీ సెల్ మండల ప్రచార కార్యదర్శి సైదులు, తాపి యూనియన్ గ్రామ అధ్యక్షుడు యాకయ్యల ఆధ్వర్యాల్లో సుమారు 500 మంది కాంగ్రెస్‌లో ఝాన్సీరెడ్డి సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వసంత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హుస్సేన్‌నాయక్

నెల్లికుదురు: ఇంటికో ఉద్యోగం అని చెప్పి యువతను, దళిత బంధు, బీసీ బంధు అంటూ ప్రజలను మోసం చేస్తు సీఎం కేసీఆర్ చేస్తున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడి బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ ప్రజలను కోరారు. మండలంలోని మేచరాజుపల్లి, పెద్దతండాలో బుధవారం పార్టీ జెండాలనుఎగుర వేసిన అనంతరం పల్లెపల్లెకు బీజేపీ, గడపగడపకి హుస్సేన్‌నాయక్ ఆశీర్వాద యాత్రకు ప్రజలు స్వాగతం పలికారు. గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కర్నె ప్రభాకర్ రెడ్డి, మోహన్‌రెడ్డితోపాటు మరికొంత మంది బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేచరాజుపల్లితోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఎదురుగాలి తప్పదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు రాజు, జిల్లా అధ్యక్షుడు రామచందర్‌రావు, నాయకులు మదన్‌లాల్, మురళి, అశోక్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధి కోసం రిలే దీక్ష



దీక్షలో పాల్గొన్న నాయకులు

నర్సింహులపేట: నర్సింహులపేట మండల అభివృద్ధి కోసం 14డిమాండ్లతో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రిలే దీక్షలు చేపట్టారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి దీక్షలను ప్రారంభించి అనంతరం మాట్లాడారు. దళితుల అభివృద్ధికి 300యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న రుణాలను విడుదల చేయాలన్నారు. మరిపెడలో నడుస్తున్న గురుకులంను నర్సింహులపేటకు తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు యాకూబ్, మహేందర్, అశోక్, శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు లింగన్న పాల్గొన్నారు.

దంత వైద్యశిబిరం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు టూత్ పేస్ట్, బ్రష్‌ను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, క్లబ్ ప్రెసిడెంట్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, ప్రసాద్, సాయికిరణ్, ప్రిన్సిపాల్ ఇమాముద్దీన్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



గూడూరు: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త ముందుకు సాగాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో బుధవారం గ్రామ పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాసం వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా ఎస్కే అన్వర్‌పాషా, ప్రధాన కార్యదర్శి ఈసం రమేష్, సహాయ కార్యదర్శి కల్తీ వినయ్, కోశాధికారి దొంతోజు సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.